# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | శనివారం 5 సెప్టెంబర్ 2026

# రాయల్ మురళిని దీవించిన... సినీ హీరో సాయికుమార్.

**అనంతపురం సెప్టెంబర్ 4 సీమ వార్త.**

తిరుమలలో కలియుగ వెంకటేశ్వర స్వామిని తెల్లవారుజామున కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని మొన్ననే ఇరుముడి సినిమా సూపర్ హిట్ అయినందున తిరుమలకు వచ్చిన సీనియర్ యాక్టర్ హీరో సాయికుమార్ గారిని కలిసి అభినందించడం జరిగింది. నా జన్మదినం సందర్భంగా నాకు విషెస్ చెప్పి ఆశీస్సులు అందజేశారు భవిష్యత్తులో మరి ఎంతో ఉన్నతమైన రాజకీయంగా ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయల్ మురళి గారికిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు





# శ్రీ కృష్ణాష్టమి నాడు..
# రత్నాకర్‌కు జన్మదిన దీవెనలు.



....పుట్టపర్తిలో ఘనంగా ఆర్.జె.రత్నాకర్ జన్మదిన వేడుకలు

....రత్నాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

....వైభవంగా గోకులంలో కృష్ణాష్టమి వేడుకలు - అన్నదానంలో పాల్గొన్న మాజీ మంత్రి పల్లె


సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శనివారం 5 సెప్టెంబర్ 2026




# ద్వాపర యుగాన్ని తలపించిన
# ప్రశాంతి నిలయం..!!





## భక్తి, ప్రేమ, ఆనందాల మధ్య వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## గోకులం నుంచి గోవుల రాక - ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ గోవులకు ఆహారం

పుట్టపర్తి, సెప్టెంబర్ 4 (సీమవార్త బ్యూరో) :

దైవ అవతారాన్ని స్మరించుకునే ఆధ్యాత్మిక వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రశాంతినిలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా సాయి కుల్వంత్ సభా మండపం నీలిరంగు కాంతులతో, నెమలి పింఛాలు, వేణువులు, తాజా ఫలాలతో ద్వాపర యుగాన్ని తలపించేలా ముస్తాబైంది. ఉదయం ప్రశాంతి భజన్ బృందం అందించిన సంగీత కార్యక్రమం భక్తులను పరవశింపజేసింది. కృష్ణాష్టకంతో ప్రారంభమైన కార్యక్రమం కరుణిసో రంగ, హరి గుణ్ గావో, పరసి హరి కే చరణ్, భగవద్గీత శ్లోక పఠనం, మోహన మురళీ నాదంతో కొనసాగి మధురాష్టకంతో ముగిసింది. అనంతరం గోకులం నుంచి గోవులు, దూడలు విద్యార్థులు, వేదఘోష, భజనల నడుమ ఊరేగింపుగా మండపానికి చేరుకున్నాయి. - మిగతా3లో







# సమాజంలో...
# గురువును మించిన దైవం లేదు..!!

....ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన వృత్తి మరొకటి లేదు

అనంతపురంలో....ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ.

ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

అనంతపురం సెప్టెంబర్ 4 సీమ వార్త.




ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 65 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రదానం.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన గొప్ప వృత్తి మరొకటి లేదని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి. లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ, మేరా యువ భారత్, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ నందు గురుపూజోత్సవం మరియు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఅనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా జి. లక్ష్మీనారాయణ, విశ్రాంత ప్రిన్సిపాల్ డా. పతిక రమేష్ నారాయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. పద్మశ్రీ, మై భారత్ ప్రతినిధి బిసాటి భరత్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డా. గీతా బాల తదితరులు పాల్గొన్నారు.అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా జి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే బోధించకుండా, వారి జీవితాలకు మార్గదర్శకులుగా నిలుస్తారు. సమాజానికి మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యం. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి సత్కరించడం అభినందనీయం అని అన్నారు. అనంతరం 'ఏక్ పేడ్ మా కే నామ్' అంబాసిడర్ సుంకర నవనీ ఏర్పాటు చేసిన స్టాల్‌ను, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ గ్రూపింగ్ స్టాల్‌ను అతిథులు పరిశీలించారు.తదనంతరం జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న 65 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహ వ్యవస్థాపకులు పి. దీపు కిరణ్ రెడ్డి, సభ్యులు ధోని, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోటలో....కూటమి గెలుపే లక్ష్యం.

.....పెనుకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై మంత్రి సవిత సమీక్ష.

....మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.

..... అన్ని వార్డుల్లో కూటమి జెండా ఎగరాలి: మంత్రి సవిత.





పెనుకొండ సెప్టెంబర్ 4 సీమ వార్త

పెనుకొండ క్యాంపు కార్యాలయంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి ఎస్. సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులతో మంత్రి చర్చించారు.పెనుకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేయాలని నాయకులకు తెలిపారు. అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు పెనుకొండ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కూటమి కైవసం చేసుకునేలా సమష్టిగా పనిచేయాలని మంత్రి సవిత నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులతో పట్టణంలోని ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను గెలిపించేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని ఆమె సూచించారు.ఈసమావేశంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి . 22 మంది జూదగాళ్ళు అరెస్ట్...

రూ,59,550 నగదు..

21 సెల్ ఫోన్లు స్వాధీనం..

ధర్మవరం వన్ టౌన్ సీఐ రెడ్డప్ప.



**ధర్మవరం సెప్టెంబర్ 04,సీమ వార్త ;** జిల్లా ఎస్పీ, డి.ఎస్.పి. ఆదేశాల మేరకు వన్ టౌన్ సి ఐ పర్యవేక్షణలో పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా ధర్మవరం పట్టణంలోని ఎన్జీవో హోమ్ లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడులు నిర్వహించామని వన్టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ధర్మవరం వన్టౌన్ సీఐ, రెడ్డప్ప ధర్మవరం టౌన్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వీరేష్ రాజశేఖర్ సిబ్బంది సంయుక్తంగా ఈ దాడిలో పాల్గొన్నారు అని తెలిపారు. పేకాట ఆడుతున్న 22 మందిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి:రూ.59,550 నగదు 21, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.అరెస్టు చేసిన వ్యక్తులపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో పేకాట, జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా కొనసాగుతోందని, ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ప్రజలు కూడా అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని వారు తెలిపారు.

## గైడింగ్ స్టార్ ఉపాధ్యాయుడిగా కట్టుబడి గౌస్ లాజం లిఎంపీ అంబిక లక్ష్మీనారాయణ చేతులమీదుగా అవార్డు స్వీకరణ

ఓబులదేవరచెరువు




**(ఆగస్టు5)సీమవార్త సాయంత్రం:**గైడింగ్ స్టార్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా కట్టుబడి గౌస్ లాజం అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ అవార్డును శుక్రవారం ఈ అవార్డును గౌస్ లాజం స్వీకరించారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 62 మంది ఉపాధ్యాయులు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇందులో గౌస్ లాజం కూడా ఉన్నారు. పోరుమామిళ్ల కు చెందిన మదర్ తెరిసా ఫౌండేషన్ నుంచి గైడింగ్ స్టార్ట్ టీచర్స్ అవార్డుకు(2026) ఆయన ఎంపికయ్యారు.ఈ సందర్భంగా... ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నేటి విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. ఉపాధ్యాయులందరూ బాధ్యతగా విధులు నిర్వహించి విద్యార్థులకు ఉత్తమ చదువులు అందించి సమాజంలో గొప్ప వ్యక్తులుగా వారిని తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గౌస్ లాజం మాట్లాడుతూ..ఈ అవార్డు రాకతో తనకు మరింత బాధ్యత పెరిగిందని విద్యార్థులను దేశం పట్ల,సమాజం పట్ల బాధ్యతగా ఉండేలా చదువులు చెప్పి తన వంతు కృషి చేస్తానన్నారు.గౌస్ లాజమ్మకు ఈ అవార్డు రావడం పట్ల విద్యాశాఖ మండల పూర్వ అధికారి సురేష్, తోటి ఉపాధ్యాయులు, మిత్రులు,అధికారులు చంద్రశేఖర్ రెడ్డి,రమణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్, చిత్త రవి,ప్రకాష్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కొట్టాలపల్లి లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

యాడికి పట్టణంలోని విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో

**యాడికి సెప్టెంబర్ 04 ( సీమ వార్త )** కొట్టాలపల్లి గ్రామం నందు వెలసిన రాధాకృష్ణ దేవాలయం నందు విజన్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పూజలు నిర్వహించి అనంతరం కొట్టాలపల్లి విజన్ స్కూల్ విద్యార్థులు మరియు వేములపాడు విజన్ స్కూల్ విద్యార్థుల చేత కొట్టాలపల్లి లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ రకాల యాక్టివిటీస్ నిర్వహించడమైనది దీనికి గ్రామ పెద్దలు కమిటీ మెంబర్లు కొట్టాలపల్లి యువత సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమం నందు అనేక రకాల స్కిట్స్ కృష్ణాష్టమి జన్మదిన వృత్తాంతము సాంస్కృతిక కార్యక్రమాలు కృత్య ప్రదర్శనలు నాటికలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఆయా గ్రామాల తల్లిదండ్రులు తమ విద్యార్థుల ప్రతిభ పాటలను చూసి ఎంతగానో సంతోషించి విజన్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది అనంతరం కొట్టాలపల్లి రాధాకృష్ణ దేవాలయం నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో విజన్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయ బృందం రాజశేఖర్ కొత్త రాయుడు కోటి ప్రసాద్ ఓబులేసు నాగరాజు మహిళా ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది



## వైసిపి అధికార ప్రతినిధి శ్యామల తో ఆర్ సి డి ఎస్ నేత బాల్ రెడ్డి భేటీ



**పులివెందుల సెప్టెంబర్ 4 (సీమ వార్త):** వైసిపి అధికార ప్రతినిధి శ్యామలతో తెలంగాణ రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ( ఆర్ సి డి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు బాల్ రెడ్డి హైదరాబాద్ లో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర రాజకీయాలపై పలు కీలక అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది. శ్యామలను తాను మర్యాదపూర్వకంగా కలిశానని బాల్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## సింహాద్రి పురంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



పులివెందుల సెప్టెంబర్ 4 (సీమ వార్త): కడప జిల్లా సింహాద్రి పురంలో శుక్రవారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ కృష్ణ జన్మస్థమి సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ కళ్యాణాన్ని ప్రధాన అర్చక స్వామి విజయ రంగనాయకుల ఆధ్వర్యం లోకనుల పండువుగా నిర్వహించారు అంతకు ముందుస్వామి వారికి పంచామృత అభి షేకం ప్రత్యేక పూజలునిర్వ హించారు కళ్యాణంనకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు మధ్యాహ్నం స్వామి వారిని ప్రత్యేక వాహనం లో చెక్క భజన కోలాట ప్రదర్శనం మధ్య గ్రామోత్యవం నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు ఉదయం అల్పాహారంమధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం భారీఎత్తున నిర్వ హించారు. కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యుల బ్రదర్స్ కమిటీ సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ లీలామృతం నృత్య రూపకం అద్భుత ప్రదర్శన.

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన.

లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ శిష్య బృందం.




**ధర్మవరం సెప్టెంబర్ 04 సీమ వార్త ;** కృష్ణాష్టమి సందర్భంగా ధర్మవరం యాదవ వీధి లోని శ్రీకృష్ణ మందిరం వద్ద డాక్టర్ వివేక్ కుళ్ళాయప్ప , యాదవ కుల కమిటీ వారు ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమం లో ధర్మవరం బ్రాహ్మణ వీధికి చెందిన శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ గారి శిష్య బృందంచే నాట్య ప్రదర్శన జరిగింది.15 మంది విద్యార్థినులు."శ్రీకృష్ణ లీలామృతం" అను నృత్య రూపకం ప్రదర్శించటం జరిగింది.నిర్వాహకులు బాబు బాలాజీ ను సన్మానించి పిల్లలకు బహుమతులు అందచేశారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కిటకిటలాడిన ఆలయాలు

**ఓబులదేవరచెరువు, (సెప్టెంబర్5)సీమవార్త:** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఓబులదేవరచెరువు మండల వ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి శ్రీకృష్ణుడి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయాల్లో వేదపండితులు,భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులు సామూహికంగా భగవద్గీత పారాయణం చేస్తూ శ్రీకృష్ణుని నామస్మరణలో నిమగ్నమయ్యారు. ఆలయ ప్రాంగణాల్లో భక్తి గీతాలు,కీర్తనలు మార్మోగడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు శ్రీకృష్ణుడు, రుక్మిణి వేషధారణలు వేయించి వేడుకలకు తీసుకువచ్చారు. చిన్నారులు కృష్ణుడి వేషధారణలో అలరించడంతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది.పలుచోట్ల చిన్నారులతో కృష్ణలీలలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో కూడా శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు శ్రీకృష్ణుడు,రాధ,రుక్మిణి తదితర వేషధారణలు వేయించి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.చిన్నారులు నృత్యాలు,భక్తి గీతాలు, కృష్ణుడి జీవిత విశేషాలను తెలిపే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల వేషధారణలు, ప్రదర్శనలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. వేడుకల సందర్భంగా ఆలయాల వద్దకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ,ప్రసాదాలను పంపిణీ చేశారు.శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఆధ్యాత్మిక సందడి నెలకొంది.చిన్నారుల కేరింతలు, కృష్ణనామస్మరణ,భక్తి గీతాలతో పలు ప్రాంతాలు మార్మోగాయి.భక్తులు కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొని శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు.



## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా వెంకటేశ్వర్లు, స్రవంతి......

ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి అభినందనలు......





**నంబులపూలకుంట: సెప్టెంబర్ 4 (సీమవార్త):**సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తూ విశిష్ట సేవలు అందించిన టి.ఎన్. పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, గూటిబైలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు స్రవంతి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల జిల్లా ఎస్టీయూ సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు.వెంకటేశ్వర్లు, స్రవంతి ఇద్దరూ సుదీర్ఘకాలంగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. వారి ఉత్తమ బోధనతో ఎంతోమంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. తమ వృత్తిపట్ల నిబద్ధతతో పనిచేసి విద్యార్థులు, తల్లిదండ్రులు, సహచర ఉపాధ్యాయుల మన్ననలు పొందడంతో పాటు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ అవార్డు వారి సేవలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా మరింత ఉత్సాహంతో విద్యార్థులకు సేవలందిస్తూ, విద్యా రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వినాయక విగ్రహం ఏర్పాటుకై..

మైనారిటీ మహిళ మాజీ కౌన్సిలర్ రూ.10 వేల విరాళం



**లేపాక్షి సెప్టెంబర్ 4 సీమ వార్త :** కులాలు వేరైనా.. మతాలు వేరైనా దైవం ఒకటేనన్న విశ్వాసంతో మైనార్టీ మహిళ మాజీ కౌన్సిలర్ వినాయక విగ్రహం ఏర్పాటుకు పదివేల రూపా యలు విరాళంగా అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఈనెల 14న వినాయక చతుర్థిని పురస్కరించుకొని హిందూపురం పట్టణ పరిధిలోని మోడల్ కాలనీ 2 లో వినాయక విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని వినాయక మండప నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ రహమత్ బీదృష్టికి తీసు కెళ్లారు. స్పందించిన మాజీ మహిళా కౌన్సిలర్ సకౌన్సిలర్ ప్రతి ఏడాది మాద్రి ఈ ఏడాది కూడా తమ వంతు సహాయ సహకా రాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమె ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం వినాయక విగ్రహం ఏర్పాటు కోసం 10వేల రూపాయలు నగదు విరాళంగా వినాయక మండప నిర్వాహకులకు అందజేశారు. హిందూ సాంప్రదా యబద్ధంగా నిర్వ హించే వినాయక ఉత్సవాలకు మాజీ కౌన్సిలర్ విరాళాలు అందించి ప్రోత్సహిం చడం హర్షించదగ్గ విషయమని పలువురు పేర్కొం టూ మతసామ రస్యానికి ప్రతిథిగా నిలుస్తుందని అభినందించారు. మాజీ కౌన్సిలర్ రహమత్ బి ఎంతో దృఢ సంకల్పంతో వినాయక విగ్రహం ఏర్పాటు కోసం 10వేల రూపాయలు విరాళం అందించ డం చాలా సంతోషమని మోడల్ కాలనీ2 ప్రజలుకృతజ్ఞతలు తెలిపారు. తమకు ఉన్నంతలో ఆధ్యా త్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకా రాలు అందిస్తానని మాజీ కౌన్సిలర్ రహమత్ బీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమంత్, వెంకటేష్, గోపి, బాలు, ఆసిన్, సాబ్, ఘని, అత ఉల్లా, సర్దార్, జీనత్,షా హోజి, ఇ లాహి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

భక్తి పారవశ్యంలో భక్తాదులు కన్నుల పండుగగా వేడుకలు.

చేనేత నాయకులు సంధా రాఘవ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు.

భారీగా తరలివచ్చిన భక్తులు అందరికి అన్నదానం .




**ధర్మవరం సెప్టెంబర్ 4 సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని కొత్తపేట గీతా మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.చేనేత నాయకులు సంధా రాఘవ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది.శ్రీకృష్ణుడి జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. చిన్నారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అదేవిదంగా వేడుకల్లో భాగంగా సంధా రాఘవ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆప్యాయంగా అన్నప్రసాదం అందించారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం చేపట్టడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. భక్తి అంటే కేవలం పూజలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటడమేనని ఈ సందర్భంగా పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సంధా రాఘవతో పాటు జింకా పురుషోత్తం, కొత్తపేట ఆది, జిలకర శీన, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవా స్ఫూర్తిని చాటేలా ఘనంగా నిర్వహించడంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**-పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమం**





**వేంపల్లె, సెప్టెంబర్ 04, సీమవార్త** :వేంపల్లెలో వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శు క్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి కె. సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తిరుమల వేణు నేతృత్వంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారిని శ్రీకృష్ణుడిగా ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఛైర్మన్ పి.వి. రమణ పర్యవేక్షణలో సాయంత్రం ఆలయ ముఖ్య అర్చకులు హరిప్రవీణ్, తిరుమల వేణు నేతృత్వంలో స్వామివారికి ఆరాధన, ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉట్టి ఏర్పాటు చేసి చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో సందడి చేశారు. వారి వేషధారణలు, ఉట్టి కొట్టే కార్యక్రమం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు సునీల్, రామాంజనేయులు, వరాలు, జ్యోతి, రాజమ్మ, మారుతి ప్రసన్న, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల సంరక్షణకు గోకులం షెడ్లు ఎంతో ఉపయోగకరం......ఎమ్మెల్యే వెంకటప్రసాద్....



**గాండ్లపెంట సెప్టెంబర్ 4 సీమ వార్త.....**పాడి పశువుల సంరక్షణతో పాటు పశు సంపద అభివృద్ధికి గోకులం షెడ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని కటారుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దోరణాల గ్రామంలో రైతు నరసింహులు (చిన్నోడు) నిర్మించనున్న గోకులం షెడ్డు నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా గోకులం షెడ్డు ప్రారంభించడం ఎంతో శుభ సూచికమని ఎమ్మెల్యే అన్నారు. పశువులను ఎండ, వర్షం, చలి నుంచి కాపాడేందుకు షెడ్లు అవసరమన్నారు. పరిశుభ్రమైన వాతావరణం, పోషకాహారం, సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా పశువుల ఆరోగ్యంతో పాటు పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. వ్యవసాయంతో పాటు పాడి పశుపోషణ చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందాలని సూచించారు. పశుసంపద అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రామాంజనేయులు, ఎంపీడీవో రామకృష్ణ, ఏపీవో చంద్రశేఖర్, మండల పశు వైద్యాధికారి చెన్నకేశవులు నాయక్, ఈసీ ఆనంద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ ప్రసాద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామానుజన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్లు వెంకటరమణారెడ్డి, సికిందర్, ఆసిఫ్, లోకేష్, ఆనంద్, అక్రమ్, బీజేపీ నాయకులు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ గంగరాజు, పశువైద్య సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లె లోఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**వేంపల్లె, సెప్టెంబర్ 04, సీమవార్త :** స్థానిక వడ్డెర వీధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నడంతో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు దేరంగుల రామాంజనేయులు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. కృష్ణాష్టమి వేడుకలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయి. అలాగే గండి రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే వేంపల్లెలోని స్వామి వివేకానంద పాఠశాలలో కూడా శ్రీకృష్ణామీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణా, రాధ, గోపికల వేషధారణలతో నృత్య ప్రదర్శనలు చేపట్టడం జరిగింది. గీత ఉపదేశం నేటి యువతకు చాలా అవసరమని స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. పాఠశాల ఆవరణంలో కూడ విద్యార్థులు చేత ఉట్టి కొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైసిపి పోరాట ఫలితం రైలు బండి కల సాకారం

**-పులివెందులకు రైలు మార్గం సుగమం**

**-జగన్, అవినాష్ రెడ్డిల చొరవతో నెరవేరనున్న చిరకాల స్వప్నం**



**పులివెందుల సెప్టెంబర్ 4 (సీమ వార్త)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితం వల్ల రైలు బండి కల సాకారం కానుంది. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రత్యేక చొరవ వలన పులివెందుల నియోజవర్గ ప్రజల చిరు కాల కోరిక నెరవేరే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం భాకరా పురంలోని వైయస్ జగన్ క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూరు భాషా సంఘం అధ్యక్షులు రసూల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డిలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవతో పులివెందుల ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నెరవేరబోతుందన్నారు ముద్దనూరు పులివెందుల మీదుగా ముదిగుబ్బకు కు పుట్టపర్తి రైల్వే లైన్ కు సంబంధించి తాజాగా అధికారులు రూ 2.505 కోట్లు పంచనా వ్యయంతో. 105.31 కిలోమీటర్ల సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ డిపిఆర్ కు సిద్ధం చేసి రైల్వే బోర్డు కు సమర్పించడం జరిగిందన్నారు ఈ రైల్వే మార్గం పులివెందుల ప్రజలే కాకుండా రాయలసీమ ప్రాంతానికి మంచి శుభ పరిణామం అన్నారు. రైల్వే లైను పులివెందుల మీదుగా రావడానికి ప్రధాన కారణం ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు ప్రజల పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఉన్న ప్రత్యేక చొరవతో అప్పటి ప్రభుత్వ కృషి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిరంతర ప్రయత్నాల వల్ల డిపిఆర్ దశకు చేరడం జరిగిందన్నారు వైస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పులివెందుల మీదుగా ప్రత్యామ్నాయ రైల్వే అలైన్మెంట్ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రతిపాదించిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలు మేరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పలుమార్లు చర్చలు జరపడం జరిగిందన్నారు అప్పటినుంచి ఇప్పటివరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి స్వయంగా పలు మార్లు కేంద్ర రైల్వే మంత్రిని కలిసి పులివెందుల ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ అవసరాన్ని వివరించడం జరిగిందన్నారు అలాగే నిఖితపూర్వకంగా వినతలు సమర్పించారన్నారు వాటి ఫలితంగానే ముద్దనూరు పులివెందుల ముదిగుబ్బ సత్యసాయి ప్రశాంతి నిలయం మార్గంలో సర్వేకు కేంద్ర రైల్వే శాఖ అనుమతి ఇచ్చిందన్నారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఇచ్చిన అధికారిక సమాధానాల్లో కూడా ఈ ప్రత్యామ్నాయ అలైన్మెంట్ కు సంబంధించి సర్వే మంజూరు అయినా విషయం స్పష్టంగా నమోదయింది అన్నారు అదే ప్రతిపాదికను డిపిఆర్ దిశకు చేరుకోవడం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ అవినాష్ రెడ్డి చేసిన నిరంతర కృషికి నిదర్శనం అన్నారు పులివెందుల ప్రాంతానికి రైల్వే కనెక్టివిటీ రావడం వల్ల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మాత్రమే కాకుండా వ్యాపార విద్య వైద్య పారిశ్రామిక అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు మెరుగైన రైలు రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు ఈ ప్రాజెక్టును ఆలస్యం చేయకుండా కేంద్ర ప్రభుత్వం పరిశీలించి అనుమతులు మంజూరు చేసి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దశరథరామిరెడ్డి ఆఫీస్ ఈశ్వరయ్య మహేశ్వర్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా బీజేపీ "మన ఊరు - మన జెండా" కార్యక్రమం

**తాడిపత్రిలో బీజేపీ జెండా ఆవిష్కరణ - గ్రామస్థాయికి పార్టీని తీసుకెళ్లాలి : జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్**




**తాడిపత్రి, సెప్టెంబర్ 4 సీమ వార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు కొనుకొండ్ల రాజేష్ సూచనలతో తాడిపత్రి నియోజకవర్గంలో "మన ఊరు - మన జెండా" కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది.

ఇందులో భాగంగా తాడిపత్రి పట్టణంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై. రామాంజనేయులు ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ కాలనీ సమీపాన తాలూకా ఆఫీస్ వద్ద బీజేపీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు జంగం రెడ్డి అంకల్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ ఇంచార్జి పీవీ ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ - కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని ప్రతి గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో "మన ఊరు - మన జెండా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, ప్రధాన కార్యదర్శులు జూటూరు ఓబిరెడ్డి, దుడ్డుగాళ్ల వంశీ, జిల్లా అధికార ప్రతినిధి రంగనాథ్ రెడ్డి, బీజేవైఎం కడప జిల్లా ఇన్చార్జి గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర, ఓబీసీ మోర్చా నాయకులు అమరవాణి, వేణు సతీష్, జమాల్ వలి, రాజశేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి తదితర బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విభూతి పల్లెలో అత్యంత వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణుడు, గోపికలుగా చిన్నారుల అలంకరణ**



**లేపాక్షి సెప్టెంబర్ 4 సీమ వార్త :**లేపాక్షి మండలం కోడిపల్లి పంచాయ తీ విభూతిపల్లె గ్రామంలో యాదవ, గొల్ల కులస్తులు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశేష జన సందోహం నడుమ వేద మంత్రాలతో స్థానిక రామాలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలకు అభిషే కాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదే విధంగా రామాల యంలో శ్రీకృష్ణుని ప్రతిమ ఏర్పాటు చేసి వేదమం త్రాలతో గంగపూజ, కలశ పూజ, గణపతి పూజ, సుబ్రమణ్య పూజ, నవగ్రహ పూజ, సహస్ర నామపూజ మహోత్సవ కార్య క్రమాలు సాయంత్రం గా శాస్త్రంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు ప్రత్యేకంగా మహి ళలు బాలికలు ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు తిలకించి స్వామివారికి పూజలు గావించి తమ భక్తిని చాటు కున్నారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి పర్వ దినాన్ని పురస్కరించుకొని చిన్నారులు శ్రీకృష్ణు నిగా, సత్యభామ, రాధ వేషధారణలో కోలాటం నృత్యాల తో భక్తి గీతాలు ఆలపించి పలువు రిని రంజింపచేశారు. ఈ సందర్భంగా భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్డీఓ నాగప్రసన్నలక్ష్మి



**మడకశిర సెప్టెంబర్ 4 సీమ వార్త** పట్టణంలో శుక్రవారం ఆర్డిఓ నాగప్రసన్నలక్ష్మి వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ముందుగా అయ్యప్ప స్వామి, వేణుగోపాలస్వామి, శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపి సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆర్డిఓ ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీనరసింహ తదితరులు ఉన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న గొడుగు చారిటబుల్ ట్రస్ట్

**30 ఏళ్లుగా దుర్గమ్మ సేవలో సావిత్రమ్మ..అనారోగ్యంతో ఆసుపత్రిపాలు**

**వృద్ధురాలికి అండగా నిలిచిన గొడుగు నాగరాజు..ట్రస్ట్ సభ్యుల సేవాభావం**





**ధర్మవరంరూరల్ సెప్టెంబర్ 04 సీమవార్త :** అనారోగ్యంతో నడవలేని స్థితిలో,కుడిచేయి కూడా చలనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వృద్ధురాలిని గొడుగు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆదుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక దుర్గమ్మ దేవాలయం వద్ద సుమారు 30 సంవత్సరాలుగా దుర్గమ్మకు సేవ చేస్తూ, యాచకురాలిగా జీవిస్తున్న సావిత్రమ్మ వయసు పైబడటంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. నడవలేని పరిస్థితిలో దేవాలయానికి ఆనుకుని ఉన్న గోడ పక్కన దీనస్థితిలో ఉన్న ఆమెను స్థానికులు గుర్తించారు.విషయాన్ని మల్లికార్జున అనే వ్యక్తి గొడుగు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గొడుగు నాగరాజు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన నాగరాజు 108 అంబులెన్స్కు సమాచారం అందించి వృద్ధురాలిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించి, వృద్ధురాలికి తక్షణ వైద్యం అందించాలని కోరారు.సమస్య తీవ్రతను గుర్తించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆమెను వార్డులో చేర్పించి వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా గొడుగు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గొడుగు నాగరాజు,ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ వృద్ధురాలి పరిస్థితిని తమ దృష్టికి తీసుకువచ్చి సకాలంలో సహాయం అందేలా చేసిన మల్లికార్జునతో పాటు స్థానికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న అనాథలు,అభాగ్యులకు అండగా నిలిచేందుకు గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందని నాగరాజు తెలిపారు.సాటి మనిషికి ఆపదలో చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సత్యనిర్ధారణ, దేవా, తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి




**మడకశిర సెప్టెంబర్ 4 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని** అగళి మండలం పూలపల్లి గ్రామం , ఆర్.జి. పల్లి గ్రామాల్లో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని బాలకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సంతోషం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని శ్రీకృష్ణ పరమాత్మను ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వేడుకల్లో గ్రామస్తులు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, జిల్లా యాదవ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాధాకృష్ణ, రాష్ట్ర ఒక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ, కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చమర్తి సుబ్బరామరాజు దశదిన కార్యక్రమంలో గుట్ట బాబు



**టి సుండుపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త** మండల పరిధి లోని పొలిమేరపల్లె గ్రామం బూడిదగుంట రాచపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు చమర్తి సుబ్బరామరాజు దశదిన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) పాల్గొని సుబ్బరామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సోమల్ రాజు, మహేశ్వర రాజు, కొండూరు రవీంద్ర రాజు, కోటికే సుబ్బారామప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బోరుకు మరమ్మతులు చేయించిన చప్పిడి సోదరులు




**టి సుండుపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త** మండల పరిధిలోని పెద్దనేని కాలువ గ్రామపంచాయతీ చెరుకు వాండ్లపల్లెలో బోరు పైపులు పాడై తాగునీటి సమస్య ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామస్తులు టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన చప్పిడి సోదరులు బోరుకు మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ చప్పిడి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండు నెలలుగా నీటి కష్టాలు.. రోడ్డెక్కిన కృష్ణానగర్ వాసులు

**టి సుండుపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త** మండల పరిధిలోని కృష్ణానగర్ వాసులు తాగునీటి సమస్యపై ఆందోళనకు దిగారు. గత రెండు నెలలుగా కాలనీలో నీటి సరఫరా నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని కృష్ణానగర్ వాసులు డిమాండ్ చేశారు.



## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర సెప్టెంబర్ 4 సీమ వార్త** పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో శుక్రవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులతో మడకశిర నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ధర్మాన్ని కాపాడే ప్రతి అడుగులో శ్రీకృష్ణుడి ఆశీస్సులు మన వెంట ఉండాలి. అని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

శ్రీ కృష్ణునికి ప్రత్యేక పూజలు చేసిన యాదవ సంఘం సభ్యులు




**సోమందేపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త** మండల కేంద్రంలోని నక్కలగుట్ట లో శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంఘం సభ్యులు శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ కులదైవమైన శ్రీకృష్ణునికి ఉదయం వేద పండితులతో ప్రత్యేక పూజలు చేయించారు. ఉదయం 8 గంటలకు శ్రీకృష్ణ భగవానుని ఉపన్యాసం, 9 గంటలకు గోపూజ, 10 గంటలకు విశేష పంచామృత అభిషేకాలు,11.30 లకు మహా మంగళహారతి ఇచ్చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా భక్తి ధర్మం మానవతా విలువగల గుర్తుచేసే పవిత్ర సందర్భం అని పేర్కొన్నారు. శ్రీకృష్ణుని జీవితం సమాజానికి ఎన్నో విలువైన సందేశాలను అందించమని ఆయన బోధించిన ధర్మం కర్తవ్యాబోధ స్నేహం ఐక్యత వంటి విలువలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు డప్పు, భజన తదితర సాంస్కృత కార్యక్రమాలతో శ్రీకృష్ణుడి ప్రతిమను రథం పై ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహేష్ యాదవ్, గోపాల్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ యాదవ్, రాజగోపాల్ యాదవ్, రవి యాదవ్, నాగరాజు యాదవ్, నరసింహా మూర్తి యాదవ్, ఉపేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**మడకశిర సెప్టెంబర్ 4 సీమ వార్త** నియోజకవర్గం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులను ప్రత్యేక అలంకరణతో అలంకరించి చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారులను ఎంతో అల్లారం ముద్దుగా పెంచడంతోపాటు ప్రత్యేక అలంకరణ చేసి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ఈ పండుగకు ప్రభుత్వము ప్రత్యేకంగా సెలవు దినం ప్రకటించడంతో అటు ఉపాధ్యాయులు ఇటు ప్రజలు ఎంతో ముచ్చటగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. మండల పరిధిలోని హరే సముద్రం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు కరియన్న పిల్లలు ఎంతో ముచ్చటగా అలంకరించడం జరిగింది.

## ఇస్లాపురంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

**పెనుకొండ సెప్టెంబర్ 4 సీమవార్త.** మండల పరిధిలోని ఇస్లాపురంలో శుక్రవారం ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో సత్యమ్మ దేవాలయంలో భక్తి శ్రద్ధలతో కృష్టుడి కి పూజలు చేశారు. అనంతరం ట్రాక్టర్ లో శ్రీ కృ ష్ణుడి విగ్రహన్ని ఉంచి భక్తి శ్రద్ద లతో భజనలు చేస్తూ ఊరేగింపు చేశారు గ్రామస్థులు స్వామి కి టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.బృందావనం లో గోపికలు,శ్రీ కృష్ణుడు వేషాల్లో చిన్నారులతో ఊరేంగింపు చేస్తూ ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.అనంతం భక్తులకు కృష్ణుడి కి ఇష్టమైన అటుకుల ప్రసాదం అందజేశారు. కార్యక్రమం లో కౌన్సిలర్ హనుమంతు, హరి, శ్రీరాములు, హనుమన్న,చెన్నమ్మ, పోతన్న, హరిష్, కుమార్, జగధీష్, రామాంజనేయులు, సత్యం, అంజినేయులు, సంజీవప్ప, సుబ్బమ్మ, లక్ష్మమ్మ, తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.



## రిజర్వేషన్లు కల్పించేందుకు కులాల వారీగా ఓటర్ల గుర్తింపు


ఎంపిడిఓ కుళాయమ్మ



**వేంపల్లె, సెప్టెంబర్ 04, సీమవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు కులాల వారీగా ఓటర్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ ఓటర్లను కులాల వారిగా గుర్తించేందుకు ఎంపిడిఓ కుళాయమ్మ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కుళాయమ్మ మాట్లాడుతూ ఓటర్లను కులాల వారీగా గుర్తించడం ద్వారా ఆయా వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు వీలు ఉంటుందని తెలిపారు. అందువల్ల గ్రామంలోని ఓటర్ల జాబితాను పరిశీలించి, అందులో నమోదైన ఓటర్లను కులాల వారీగా గుర్తించి పూర్తి సమాచారాన్ని అధికారులకు అందించాలని రాజకీయ పార్టీల నాయకులను కోరారు.ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతి ఓటరుకు సంబంధించిన క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కులాల వారిగా రాజకీయ పార్టీల నాయకులు గుర్తించి ఇచ్చిన ఓటర్ల జాబితాను ఉన్నతాధికారులకు నివేదికను పంపించి ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, తప్పులు చోటుచేసుకోకుండా వాస్తవ సమాచారాన్ని మాత్రమే అందించాలని తెలిపారు.కులాల వారీగా ఓటర్ల వివరాలు సక్రమంగా సేకరించడం ద్వారా భవిష్యత్తులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల కేటాయింపునకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకురావచ్చని వివరించారు.ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులకు సహకరించాలని కోరారు.తమ పరిధిలోని ఓటర్ల జాబితాలను పరిశీలించి, ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఓటర్లను గుర్తించి వివరాలను అందజేయాలని సూచించారు. ఈసమావేశంలో డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, క్లస్టర్ ఇన్ ఛార్జ్ మహమ్మద్, పీరా సాహెబ్, మడక శ్రీను, ఈశ్వరయ్య తో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన 31 దేశాల మహిళా ప్రతినిధులు

- ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు



**లేపాక్షి సెప్టెంబర్ 4 సీను వార్త** :శ్రావణమాస నాలు గవ శుక్రవారం సందర్భంగా లేపాక్షి శ్రీ దుర్గావీరభద్ర పాపనాశేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్ ఎ సి ఐ ఎన్ కార్య క్రమంలో భాగంగా 31 దేశాలకు చెందిన మహిళా ప్రతినిధులు శుక్రవారం ఉదయం ఆలయానికి చేరుకున్నారు.దేవాదాయ శాఖ సిబ్బంది, పురోహి తులు , అనంతరం మహిళా ప్రతిని ధులు ఆలయంలోకి ప్రవేశించి శ్రీ దుర్గా దేవి, వీరభద్ర స్వామి, పాపనా శేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తదుపరి ప్రతినిధులు లేపాక్షి ఆలయ చారిత్రక, ఆధ్యాత్మిక మరియు శిల్పకళా విశిష్టతలను వీక్షిం చారు.అంతర్జాతీయ మహిళా ప్రతినిధు లకు 31 దేశాల మహిళా ప్రతినిధుల లేపాక్షి ఆలయ సందర్శనతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. వారితోపాటు వివిధ ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. భక్తుల శ్రద్ధ కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అధికారులు సౌకర్యాలు కల్పించారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## విశిష్ట సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దేవాంగం జగదీశ్వర్ కు అరుదైన గౌరవం




**పుట్టపర్తి, సెప్టెంబర్ 4 (సీమవార్త బ్యూరో) :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలందించిన వారిని గుర్తించి సన్మానించే కార్యక్రమం గురువారం అనంతపురం ఆర్ట్స్ కళాశాల డ్రామా హాలులో జరిగింది. ఎస్సార్ ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు, రక్తదాతలు, ఎన్సీసీ సభ్యులను సత్కరించారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి అక్షర జ్యోతి కేంద్రం ద్వారా సంచార జాతులు, ఒంటరి మహిళలు, పేద విద్యార్థులు, వికలాంగుల సేవలో విశేష కృషి చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు దేవాంగం జగదీశ్వర్ ను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, సత్యసాయి కళాశాల ప్రిన్సిపాల్ మధుమాల, రెడ్ క్రాస్ ప్రతినిధులు, అకాడమీ నిర్వాహకులు భరత్, సుంకర రమేష్ పాల్గొన్నారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

## శ్రీ విద్యానికేతన్ స్కూల్ లో ఘనంగా జరిగిన కృష్ణాష్టమి వేడుకలు

ఆకట్టుకున్న చిన్నారుల వేశాధారణ లు...

ఉట్టి కొట్టడములో పోటాపోటీలో చిన్నారులు (విద్యార్థులు)

స్కూల్ లో జరుగుతున్న వేడుకలను చూడడానికి పెద్ద ఎత్తున తరిలి వచ్చిన గ్రామస్థులు...






**రొద్దం సెప్టెంబర్ 04(సీమవార్త** మండలములోని పీ రొప్పాలా గ్రామములోని శ్రీ విద్యానికేతన్ స్కూల్ నందు కృష్ణాష్టమి వేడుకలు ప్రిన్సిపల్ పీ.నాగరాజు, మరియు వైస్ ప్రిన్సిపాల్ పీ. అనిత అధ్యక్షతన శుక్రవారం అంగరంగ వైభోవంగా నిర్వహించారు. పిల్లలు కృష్ణుడు, గోపిక, రాధిక వేషధారణ లో రావడముతో అక్కడ చాలా ఆకట్టు కున్నది.అలాగే ఉట్టిని కొట్టడములో విద్యార్థులు పోటీ పడ్డారు ఆ సన్నీ వేషం సినీ మా తరహాలో జరిగింది. ఈ కార్యక్రమంను తిలకించడానికి గ్రాస్థులు పెద్ద ఎత్తున తరిలి వచ్చారు. అలాగే విద్యార్థులు తల్లి తండ్రులు కుడా హాజరయ్యారు. ఈ నేపథ్యములో ఆ స్కూల్ ప్రాంగణమంతా ఒక జాతరలాగా జనసంద్ర మైనది. అలాగే విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో విద్యానికేతన్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, మరియు విద్యార్థులు తల్లి తండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఓటు విలువను చాటుతున్న వీఆర్ రామిరెడ్డి

ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తున్న వీఆర్ సేవా ట్రస్ట్ పిలుపు



**తాడిపత్రి సెప్టెంబర్ 4 సీమ వార్త:** తాడిపత్రి రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వైసీపీ మాజీ సమన్వయకర్త వీఆర్ రామిరెడ్డి మరోసారి తన విలక్షణ ఆలోచనతో ప్రజల ముందుకు వచ్చారు. ఎన్నికల సమయంలోనే కాదు, ఎప్పుడూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో వీఆర్ సేవా ట్రస్ట్ ద్వారా "ఓటు అమ్ముకండి – 5 ఏండ్లు బాధపడకండి" అంటూ ఇచ్చిన పిలుపు ఇప్పుడు తాడిపత్రి నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. డబ్బుకు, ప్రలోభాలకు లొంగకుండా మంచి సేవకుడిని ఎన్నుకోవాలని, తలరాత మార్చుకోవాలని ఆయన చేసిన విజ్ఞప్తి సామాన్య ఓటర్లలో ఆలోచన రేకెత్తిస్తోంది. నాయకుడు అంటే ఎన్నికలప్పుడే కాదు, ప్రజల భవిష్యత్తు గురించి ఆలోచించేవాడు అని వీఆర్ రామిరెడ్డి మరోసారి నిరూపించారని ఆయన అభిమానులు, ట్రస్ట్ సభ్యులు అంటున్నారు. సేవా కార్యక్రమాలతోనే కాకుండా, ఇలాంటి చైతన్య కార్యక్రమాలతో వీఆర్ రామిరెడ్డి ప్రజలకు మరింత దగ్గరవుతున్నారని, మార్పు కోసం ఆయన చేస్తున్న కృషికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు.

## టెక్ కాలేజీలో కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు

ఉట్టి కొట్టే వేడుకతో అలరించిన విద్యార్థులు




**తాడిపత్రి సెప్టెంబర్ 4 సీమ వార్త:** తాడిపత్రి పట్టణంలోని తాడిపత్రి ఇంజనీరింగ్ కళాశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించరు. ఈ వేడుకలను కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ కె. సుబ్బారెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం కళాశాల సెక్రటరీ కె. సురేష్ రెడ్డి మాట్లాడుతూ – శ్రీకృష్ణుని జీవిత చరిత్ర, భగవద్గీత సారాంశం, వేణుగానం యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. నేటి యువత కృష్ణుని ఆదర్శాలను పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు, భక్తి గీతాలు ఆహుతులను అలరించాయి. చివరిగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. విద్యార్థులు ఉట్టిని కొట్టేందుకు పోటీపడటంతో కళాశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు కె. నివారిక్, కె. హరి, డైరెక్టర్ కె. నటరాజరెడ్డి, ప్రిన్సిపాల్ డా. ఈ.వి. సుబ్బారెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గీతా మందిరంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

చిన్నారుల కృష్ణ వేషధారణలతో అలరించిన జన్మాష్టమి

ప్రత్యేక పూజలు, అన్నదానంతో కొనసాగిన వేడుకలు



**తాడిపత్రి సెప్టెంబర్ 4 సీమ వార్త:** తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలోని గీతా మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జన్మాష్టమి సందర్భంగా గీతా మందిరంలో శ్రీకృష్ణ పారాయణం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై గీతా మందిరం జనసందోహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## బస్సు ఎక్కేటప్పుడు బంగారు ఆభరణాల చోరీ.

**క్రైమ్ న్యూస్ పావగడ సెప్టెంబర్ 4 సీమ వార్త.** పావగడ:: పట్టణంలోని బస్ స్టాండ్‌లో బెంగళూరు వెళ్లే కే. ఎస్. ఆర్. టి. సి బస్సు ఎక్కే సమయంలో రద్దీని ఆసరాగా చేసుకుని దొంగలు మహిళా వ్యానిటీ బ్యాగ్‌లో ఉన్న రూ. 4,98,000 విలువైన బంగారు ఆభరణాలను దొంగిలించి పరారైన ఘటన ఆగస్టు 22న జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాలూకాలోని శైలాపుర గ్రామానికి చెందిన అనసూయమ్మ బంగారు ఆభరణాలు పోగొట్టుకున్న బాధితురాలు. ఊరిలో ఇల్లు కట్టడానికి, తన మనవళ్ల చదువుల కోసం బంగారు నగలను బ్యాంకులో పెట్టి రుణం తీసుకోవాలని అనసూయమ్మ కూతురు సిద్ధమ్మ తాను పావగడకి వస్తానని తల్లిని రమ్మని చెప్పింది. ఆగస్టు 22న అనసూయమ్మ శైలాపురం నుండి పావగడకు వచ్చారు. నగలు తెచ్చిన విషయాన్ని కూతురు సిద్దమ్మకు తెలిపారు. సిద్దమ్మ నేను నిడగల్ వెళ్లి వస్తాను, నువ్వు బెంగళూరు వెళ్లు" అని తల్లికి చెప్పింది. బెంగళూరు బస్సు ఎక్కేటప్పుడు జనం రద్దీగా ఉండటంతో ఎవరో దొంగలు వ్యానిటీ బ్యాగ్‌లో ఉన్న 102గ్రాం బంగారు ఆభరణాలను దొంగిలించారు. తల్లీకూతుళ్లు ఎంత వెతికినా బ్యాగ్ దొరకకపోవడంతో సెప్టెంబర్ 4న పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదైంది.

## విజ్ఞాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు




**సోమందేపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త** విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కరస్పాండెంట్ మల్లికార్జున, ప్రిన్సిపాల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, సుఖశాంతులతో ఉండాలని మరియు విద్యార్థిని విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణతో, నైతిక విలువలతో విద్యను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ బాబా అన్వరానంద విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 4 సీమవార్త సాయంకాలం** కళ్యాణదుర్గం పట్టణములోని శ్రీ సద్గురు అన్వరానంద బాబా ఆశ్రమ ఆవరణలో నిర్వహిస్తున్న శ్రీ బాబా అన్వరానంద విద్యాలయంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో పాఠశాల కమిటీ సభ్యులు తల్లిదండ్రులు చిన్నారులకు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణతో సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు తీసిన నృత్యాలు ఉద్యమాలు కొట్టే వేడుక ఆసక్తిగా సాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సంయుక్త కార్యదర్శి లింగప్రసాద్ గంగమ్మ వీరేంద్ర బాబా భక్తులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం పండుగ కాదు.. విలువల బోధన

భగవద్గీత సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరం – ఎంపీపీ ఆదినారాయణ యాదవ్

బొంతలపల్లిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**పుట్టపర్తి, సెప్టెంబర్ 4 (సీమవార్త బ్యూరో) :** శ్రీకృష్ణ జన్మాష్టమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ధర్మం, సత్యం, న్యాయం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను ఆచరించాలని బోధించే పవిత్రమైన రోజు అని ముదిగుబ్బ ఎంపీపీ గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్ అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం బొంతలపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన శ్రీకృష్ణ పరమాత్మను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు ప్రపంచానికి అందించిన సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. యాదవ సమాజానికి శ్రీకృష్ణ పరమాత్మ ఆరాధ్య దైవమని, ఆయన ఆదర్శాలు, బోధనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత కృష్ణుడి క్రమశిక్షణ, ధైర్యం, నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. బొంతలపల్లి గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించడం అభినందనీయమని, శ్రీకృష్ణుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యాదవ సోదరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనిమిరెడ్డిపల్లి వద్ద రాజకీయ ఆసక్తికర సంఘటన

-- టిడిపి - వైసిపి పార్టీలలో చర్చనీయాంశం



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 4 సీమవార్త** బెలుగుప్ప మండలం హానిమిరెడ్డిపల్లి గ్రామం వద్ద రాజకీయంగా ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. హనిమిరెడ్డిపల్లి సబ్ స్టేషన్ వద్ద రైతులు లో – వోల్టేజ్ వల్ల వ్యవసాయ పంపు సెట్లు పనిచేయడం లేదని, నాణ్యమైన కరెంటును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. పంటలు ఎండిపోతున్నాయని ఆందోళనకు దిగారు.ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం వైసీపీ నేత సమన్వయకర్త తలారి రంగయ్య నాయకత్వం వహించారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఇలా ధర్నా ఆందోళన కార్యక్రమం సాగుతుండగానే అనంతపురం నుండి కళ్యాణదుర్గం వస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ధర్నా శిబిరానికి వెళ్లి రైతుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి రైతులకు నాణ్యమైన కరెంటు ఇచ్చేలాగున సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో అధికారులు స్పందించడంతో రైతులు ధర్నా నిర్వహించారు. ఇదిలా ఉండగా ప్రతిపక్ష నేతగా మాజీ ఎంపీ తలారి రంగయ్య రైతుల సమస్యలను రాజకీయ కోణంలో ప్రజలను, రైతులను ఆకట్టుకునే ప్రయత్నం చేయగా, ఆ ప్రయత్నాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు సంబంధిత శాఖ అధికారులతో చర్చలు జరిపి పరిష్కరించడం చర్చనీయాంశంగా మారింది.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు నటుడు సాయికుమార్



**మడకశిర సెప్టెంబర్ 4 సీమ వార్త** శాసనసభ్యులు, టిటిడి పాలక మండలి సభ్యులు సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు , సినీ నటులు సాయికుమార్ కుటుంబంతో కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనం అందించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**సెప్టెంబర్ 4 సీమ వార్త** నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం చిన్నారులను ప్రత్యేక అలంకరణ చేసి తమ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. వివరాలకు వెళితే మండల పరిధిలోని గుర్రపు కొండ గ్రామానికి చెందిన భవ్య మంజునాథ్ కూతురు బేబీ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల ఆప్యాయతతో ఎంతో తగజంగా వారు తెలపడం జరిగింది. ముఖ్యంగా బేబీ అన్న హయాన్స్, అమ్మమ్మలు గోవిందప్ప మంజమ్మలు ఎంతో ఆప్యాయతతో కార్యక్రమాన్ని ముచ్చటించడం జరిగింది.

## సామాజిక సేవకు చేయూత.. రెడ్‌క్రాస్ ఛైర్మన్‌కు గొడుగు ట్రస్ట్ ఘన సన్మానం

నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కలిసి పనిచేద్దాం

ధర్మవరంలో జరిగే సేవా కార్యక్రమాలకు తప్పక హాజరవుతానన్న రెడ్‌క్రాస్ ఛైర్మన్ సురేష్



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 04 సీమవార్త :** గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత విస్తృత ప్రచారం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గొడుగు నాగరాజు,ట్రస్ట్ సభ్యులు,సీనియర్ జర్నలిస్ట్ జయరాం రెడ్డి,దేవేంద్ర తదితరులు గోరంట్లలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ సురేష్‌ను అయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గొడుగు నాగరాజు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నేత్రదానం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రెడ్‌క్రాస్ ఛైర్మన్ సురేష్‌ను కోరారు. ధర్మవరంలో నిర్వహించే సామాజిక సేవా,నేత్రదాన అవగాహన కార్యక్రమాలకు తప్పక హాజరై సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై రెడ్‌క్రాస్ ఛైర్మన్ సురేష్ స్పందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తానని తెలిపారు. నేత్రదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాలను సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## జాబిలి చాంద్ భాషాకు రోటరీ క్లబ్ వారు ఘన సన్మానం.



**పెనుకొండ సెప్టెంబర్ 4సీమవార్త ప్రతినిధి.** గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత, కవి, సామాజిక సేవా కార్యకర్త శ్రీ జాబిలి చాంద్ భాషాను ధర్మవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించనున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోగిరలో స్కూల్ అసిస్టెంట్ (హిందీ)గా విధులు నిర్వహిస్తున్న జాబిలి చాంద్ భాషా గత 25 సంవత్సరాలుగా విద్యా, సాహిత్య, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించింది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన జాబిలి చాంద్ భాషా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున సింగపూర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో అంతర్జాతీయ విద్యా విధానాలు, ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థి కేంద్రిత అభ్యసన విధానాలపై అధ్యయనం చేసి తిరిగి వచ్చారు.సింగపూర్‌లో తాను అధ్యయనం చేసిన ఆధునిక విద్యా విధానాలను ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టణ, అంతర్జాతీయ స్థాయి విద్యా అవకాశాలు అందేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, భాషా నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. విద్యా రంగంతో పాటు సాహిత్య, సామాజిక రంగాల్లోనూ జాబిలి చాంద్ భాషా తనదైన ముద్ర వేశారు. రచయితగా, కవిగా అనేక సాహిత్య కార్యక్రమాల్లో పాల్గొంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములవుతున్నారు.ఆయన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 250కు పైగా పురస్కారాలు, సత్కారాలు లభించాయి. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సమాజ నిర్మాణానికి ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తూ ఆయన చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. "ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో గ్రామీణ విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను అందుకోవాలి. ఆధునిక విద్యా విధానాలను ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానం చేయడం ద్వారా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించాలన్నదే నా లక్ష్యం" అని జాబిలి చాంద్ భాషా పేర్కొన్నారు.

## గైడింగ్ స్టార్ ఉపాధ్యాయుడిగా కట్టుబడి గౌస్ లాజం లిఎంపీ అంబిక లక్ష్మీనారాయణ చేతులమీదుగా అవార్డు స్వీకరణ




**(ఆగస్టు5)సీమవార్త సాయంత్రం:**గైడింగ్ స్టార్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా కట్టుబడి గౌస్ లాజం అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ అవార్డును శుక్రవారం ఈ అవార్డును గౌస్ లాజం స్వీకరించారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 62 మంది ఉపాధ్యాయులు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇందులో గౌస్ లాజం కూడా ఉన్నారు. పోరుమామిళ్ల కు చెందిన మదర్ తెరిసా ఫౌండేషన్ నుంచి గైడింగ్ స్టార్ట్ టీచర్స్ అవార్డుకు(2026) ఆయన ఎంపికయ్యారు.ఈ సందర్భంగా... ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... నేటి విద్యార్థులను రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందన్నారు. ఉపాధ్యాయులందరూ బాధ్యతగా విధులు నిర్వహించి విద్యార్థులకు ఉత్తమ చదువులు అందించి సమాజంలో గొప్ప వ్యక్తులుగా వారిని తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన గౌస్ లాజం మాట్లాడుతూ..ఈ అవార్డు రాకతో తనకు మరింత బాధ్యత పెరిగిందని విద్యార్థులను దేశం పట్ల,సమాజం పట్ల బాధ్యతగా ఉండేలా చదువులు చెప్పి తన వంతు కృషి చేస్తానన్నారు.గౌస్ లాజమ్మకు ఈ అవార్డు రావడం పట్ల విద్యాశాఖ మండల పూర్వ అధికారి సురేష్, తోటి ఉపాధ్యాయులు, మిత్రులు,అధికారులు చంద్రశేఖర్ రెడ్డి,రమణ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్, చిత్త రవి,ప్రకాష్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత దిశగా అడుగు

**పేద మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ప్రారంభం**

**మూడు నెలల పాటు శిక్షణ - అనంతరం ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ**



**తాడిపత్రి సెప్టెంబర్ 4 సీమ వార్త:** ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ, తాడిపత్రి శాఖ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఘనంగా ప్రారంభించారు. తాడిపత్రి పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లోని ఖాదర్ బీ టైలరింగ్ నందు 10 మంది పేద మహిళలకు ఈ శిక్షణను ప్రారంభించారు. విశ్రాంత మండల విద్యాధికారి టి.సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు వద్ది చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ శిక్షణ మూడు నెలల పాటు కొనసాగుతుందని, శిక్షణ అనంతరం ప్రతిభ కనబరిచిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా తమ సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వద్ది చంద్రశేఖర్, కార్యదర్శి మహబూబ్ బాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి, కన్వీనర్ గురప్ప, ఉపాధ్యక్షులు నారబోయిన శంకర్, గౌరవ అధ్యక్షులు రామాంజనేయులు, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కోశాధికారి రామేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, మహిళా కన్వీనర్ గోమతి, సభ్యులు సాబిర, లలితకుమారి, సరస్వతి, వెంకటలక్ష్మి, పంకజలీల, శంకరనారాయణ స్వామి, కుమారస్వామి, నాగేశ్వరరెడ్డి, ప్రసాద్ రావు, పెన్షనర్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, శిక్షకురాలు ఖాదర్ బీ, శిక్షణ పొందనున్న మహిళలు పాల్గొన్నారు.

# శాంతి, సద్భావనలే మానవ జీవితానికి వెలుగుబాట

**--కళ్యాణదుర్గంలో 6న సద్భావన శాంతి యాత్ర**

**--40 అడుగుల వాయు లింగం ప్రదర్శన..**

**-- సినీ నటుడు శ్రీకాంత్ రాక**



**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 4, సీమవార్త** ప్రశాంతమైన మనసు.. పవిత్రమైన ఆలోచన.. సాత్వికమైన జీవన విధానమే మానవ జీవితానికి నిజమైన సంపద అని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకులు కమలాక్షి అక్కయ్య, జ్యోతి అక్కయ్య అన్నారు. సమాజంలో శాంతి, సద్భావన, ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంపొందించాలనే మహత్తర సంకల్పంతో సంస్థ విశేష సేవలు అందిస్తోందన్నారు. ఈ నెల 6న కళ్యాణదుర్గంలో సద్భావన శాంతి యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక జయనగర్ కాలనీలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. జయనగర్‌లోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నుంచి సద్భావన శాంతి యాత్ర ప్రారంభమై సాయిబాబా గుడి, టీ సర్కిల్ మీదుగా మార్కెట్ యార్డుకు చేరుకుంటుందని తెలిపారు. శాంతి, ప్రేమ, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే సందేశంతో యాత్ర సాగుతుందని పేర్కొన్నారు.

**40 అడుగుల వాయు లింగం ప్రత్యేక ఆకర్షణ:-**

మార్కెట్ యార్డులో నిర్వహించనున్న కార్యక్రమంలో 40 అడుగుల వాయు లింగం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. శివతత్త్వం, ఆత్మచింతన, ధ్యానం, ప్రశాంతతకు ప్రతీకగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మిక భావనతో కూడిన ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకోవడంతో పాటు అంతర్ముఖ చింతనకు దోహదపడుతుందని వివరించారు.

**25 ఏళ్ల ఆధ్యాత్మిక సేవకు సిల్వర్ జూబ్లీ:-**

కళ్యాణదుర్గం పట్టణంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సేవలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన శివ ధ్యాన మందిరం, భవన సముదాయాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ హాజరుకానున్నారని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రసంగికులుగా 1008 సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య పాల్గొంటారని చెప్పారు. డాక్టర్ బ్రహ్మకుమార్ రాజయోగి బసవరాజ్ రాజర్షి, చన్నవీర శివాచార్య మహాస్వామిగళు తదితర ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూడా కార్యక్రమానికి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**45 దేశాల్లో ఆధ్యాత్మిక సేవలు:-**

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో శాఖలను కలిగి ఉందని నిర్వాహకులు తెలిపారు. సుమారు 10 లక్షల మంది విద్యార్థులు ఆధ్యాత్మిక, రాజయోగ, నైతిక విలువల శిక్షణ పొందుతున్నారని చెప్పారు. జాతి, మత, కుల భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఆధ్యాత్మిక శిక్షణ అందిస్తూ మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైతిక విలువలు, సద్భావన పెంపొందించే దిశగా సంస్థ పనిచేస్తోందన్నారు. మనసులోని అశాంతిని తొలగించి, ఆలోచనల్లో స్వచ్ఛతను నింపి, సమాజంలో ప్రేమ, సోదరభావం, శాంతి నెలకొల్పడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. 6న జరిగే సద్భావన శాంతి యాత్ర, సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సందేశాన్ని అందిపుచ్చుకోవాలని నిర్వాహకులు కోరారు. మీడియా సమావేశంలో నిర్మలక్క అక్కయ్య, వీణ అక్కయ్య, శకుంతల అక్కయ్య, బ్రహ్మకుమారి నిర్మల అక్కయ్య, విజయ అక్కయ్య, శివప్రసాద్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**నల్లమాడ:సెప్టెంబర్04 (సీమ వార్త):** మండలంలోని చిల్లగొర్లపల్లి,మసక వంకపల్లి తోపాటు పలు గ్రామాలలో శుక్రవారం కృష్ణాష్టమి పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా నిర్వహించారు.గోపూజ గణపతి పూజ శ్రీకృష్ణ స్వామి మూల విరాట్ కు ఫల పంచామృత అభిషేకం నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు,వెండి కవచాలు, రంగురంగుల పూలమాలలతో శోభయమానంగా అలంకరణలతో పూజలు చేసి అనంతరం ఉదయం నుంచే దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించి కాయ కర్పూరం సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కుకున్నారు. మధ్యాహ్నం భారీగా వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు రాధా,గోపికల వేషధారణలో సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. అంతేకాక వేణువ చేతబట్టి నెమలి పంచి ధరించిన చిన్నారి కృష్ణుల ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కృష్ణుడి జీవిత విశేషాలు కృష్ణ లీలలను గుర్తు చేస్తూ నిర్వహించిన కార్యక్రమాలతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. దీంతో రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్ల,ఎద్దుల బండ్లపై కొలువు దీర్చి చెక్కభజనలతో గ్రామోత్సవం నిర్వహించారు.చిన్నారుల కేరింతలు,కృష్ణ నామస్మరణ,భక్తి గీతాలతో పలు గ్రామాల్లో మార్మోగాయి,భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి వేడుకలు పాల్గొని శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందారు.

## విజిలెన్స్ తనిఖీల్లో 16 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత

**...రాంపూర్--బళ్లారి మార్గంలో ఈచర్ వాహనంలో పట్టుబడిన బియ్యం**

**డి.హిరేహాల్, సెప్టెంబర్ 4 సీమవార్త :** డి.హిరేహాల్ మండల పరిధిలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. కర్ణాటక సరిహద్దు లింగమ్మనహళ్లి గ్రామ శివారు లో రాంపూర్ నుంచి బళ్లారి వైపు వెళ్తున్న ఈచర్ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 16 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. దీంతో అధికారులు బియ్యాన్ని స్వాధీనం

## మురడిలో పశువుల షెడ్ల నిర్మాణానికి భూమిపూజ

**...మురడిలో పశువుల షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీటీసీ గంగాధర్, అధికారులు, ప్రజాప్రతినిధులు.**

**డి.హిరేహాల్, సెప్టెంబర్ 4, సీమవార్త :** మండలంలోని మురడి గ్రామపంచాయతీలో కార్యక్రమంలో భాగంగా పశువుల షెడ్ల నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. మురడి ఎంపీటీసీ గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఓ రామకృష్ణ, టీఏ సోమనగౌడ, ఎఫ్ఏ శివరాజు పూజా కార్యక్రమంలో పాల్గొని పశువుల షెడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడుతున్న రైతులకు పశువుల సంరక్షణలో మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాలను చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. పశువులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించడంతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో వాటిని సంరక్షించేందుకు షెడ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకుని పశుపోషణను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



## సమస్య ను పరిష్కరించినందుకు సవితమ్మకు కృతజ్ఞతలు.



**పెనుకొండ సెప్టెంబర్ 4 సీమవార్త.**మండలంలోని మునిమడుగులో స్మశానం కు దారి లేక గ్రామస్థులు చాల ఇబ్బందులు పడేవారని క్రేడ్స్ సంస్థ అధ్యక్షులు క్రిష్టప్ప,రిటైర్డ్ బీపీఎం అశ్వర్థనారాయణ లు అన్నారు.గ్రామస్థులు విషయాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు తెలిపారు. స్పందించి న మంత్రి ఇటీవల స్మశానాని దారి ఏర్పాటు చేశారు. ఎన్నో ఏళ్లుగా దారిలేక చాల ఇబ్బందులు పడేవారమని పేర్కొన్నారు.చెరువు కట్ట నుండి స్మశానం వరకు 7 అడుగుల ఎత్తున 12అడుగుల ఎత్తు తో రహదారి చేశారన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి ఈ సమస్య తో ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని తెలిసిన వెంటనే సమస్య ను తీర్చనందుకు మంత్రి కి గ్రామస్థుల తరుపును ప్రత్యేక దన్యవాదాలు, ఎళ్లవేళల రుణపడి ఉంటామని తెలియజేశారు.

## పుట్టినరోజు వేడుకల్లో టీడీపీ యువ నాయకుల సందడి

**...టీడీపీ నేతకు జన్మదిన శుభాకాంక్షలు**



**డి హిరేహాల్ సెప్టెంబర్ 4 సీమవార్త:** డి.హిరేహాల్ మండలం టీడీపీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల టీడీపీ యువ నాయకులు సోమలాపురం శంకర్, హడగలీ వన్నూరుస్వామి, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు

## గణేష్ ఉత్సవ కమిటీ కీలక సమావేశం



**హిందూపురం: సెప్టెంబర్ 4 సీమ వార్త.**గణేష్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ వినాయక విగ్రహాలను మండపాలకు తరలించాలని కమిటీ సభ్యులకు సూచించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు అన్ని విధాలుగా సహకరిస్తున్నందున, వారు అందించే సూచనలు, నిబంధనలను ప్రతి వినాయక మండపం నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని కోరారు.వినాయక చవితి ఉత్సవాలను మన సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఘనంగా నిర్వహించుకోవాలని కమిటీ పిలుపునిచ్చింది. అలాగే అన్ని వినాయక మండపాలలో బాల గంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. త్వరలో అన్ని వినాయక మండపాల నిర్వాహకులతో పెద్ద ఎత్తున సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఉత్సవాల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను సుదీర్ఘంగా చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. నిమజ్జనం రోజున మధ్యాహ్నం 2 గంటల సమయానికి అన్ని వినాయక విగ్రహాలు ప్రధాన రహదారికి చేరుకునేలా ఆయా విగ్రహ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పై సూచనలు, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలను క్రమశిక్షణతో నిర్వహించే అన్ని వినాయక మండపాలకు గణేష్ ఉత్సవ కమిటీ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంప్రదాయం -- భక్తి -- క్రమశిక్షణతో గణేష్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం.

# కొత్త పరిచ్చుయం.. కొత్త లింకు.. కొత్త ఆఫర్... టచ్ చేసారో.





......గోరంట్లలో సైబర్ నేరాలపై సీఐ బొజ్జప్ప అవగాహన కార్యక్రమం

------విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-----సీఐ బి .బొజ్జప్ప

**గోరంట్ల సెప్టెంబర్ 04 సీమ వార్త.** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు, విద్యార్థులను అప్రమత్తం చేసేందుకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గోరంట్ల మండలంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు సీఐ బొజ్జప్ప తెలిపారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు కమ్మవారిపల్లి గ్రామంలో ప్రజలకు, గోరంట్ల పట్టణంలోని గిరిజన పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, ర్యాగింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. ఈ మేరకు గోరంట్ల స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీఐ బొజ్జప్ప మాట్లాడారు. చిన్న వయసులో ప్రేమ పేరుతో పరిచయాలు పెంచుకుని మోసాలకు గురికావద్దని విద్యార్థులకు సూచించినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో జాగ్రత్తగా వ్యవహరించాలని, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో కొత్త పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు చెప్పారు. వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, వీడియోలను అపరిచితులతో పంచుకోవద్దని హెచ్చరించినట్లు తెలిపారు. "వద్దు.. వద్దు.. బాల్యవివాహాలు వద్దు.. ర్యాగింగ్ వద్దు.. చదువే ముద్దు" అంటూ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఏటీఎం కార్డులు, బ్యాంకు ఖాతాల పేరుతో మోసగాళ్లు బంధువుల మాదిరిగా మాట్లాడి నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలకు వివరించినట్లు సీఐ తెలిపారు. ఆధార్ వివరాలు, ఓటీపీ, ఏటీఎం కార్డు వివరాలు, బ్యాంకు సమాచారాన్ని అపరిచితులకు చెప్పవద్దని సూచించినట్లు పేర్కొన్నారు. తెలియని లింకులను క్లిక్ చేయడం, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, లాటరీలు, పండుగ ఆఫర్లు, బహుమతుల పేరుతో వచ్చే సందేశాలను నమ్మి డబ్బులు పంపవద్దని ప్రజలకు సూచించినట్లు తెలిపారు. నకిలీ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ ముందుగా డబ్బులు అడిగేవారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించినట్లు చెప్పారు. కొత్త పరిచయం.. కొత్త లింకు.. కొత్త ఆఫర్.. ఏదైనా సరే ముందుగా నిజమా కాదా నిర్ధారించుకున్న తర్వాతే స్పందించాలని సూచించినట్లు తెలిపారు. గుర్తింపు లేని లోన్ యాప్‌లను నమ్మి వ్యక్తిగత వివరాలు ఇవ్వడం వల్ల వేధింపులు, బెదిరింపులు, బ్లాక్‌మెయిలింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలకు వివరించినట్లు తెలిపారు. అవసరమైనప్పుడు స్థానిక బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని సూచించినట్లు చెప్పారు. న్యూడ్ వీడియోలు, మార్ఫింగ్ ఫొటోలు చూపించి బ్లాక్‌మెయిల్ చేసే సైబర్ నేరగాళ్లకు భయపడాల్సిన అవసరం లేదని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించినట్లు సీఐ తెలిపారు. ఇలాంటి వేధింపులకు గురై యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని కోరినట్లు చెప్పారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్ ప్రమాదాలకు దారితీయడంతో పాటు చట్టపరమైన సమస్యలకు కారణమవుతుందని హెచ్చరించినట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో తాళాలను ఇంటి పరిసరాల్లోనే దాచడం వల్ల చోరీలకు అవకాశం ఏర్పడుతుందని ప్రజలకు వివరించినట్లు తెలిపారు. ఆలయాలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లాల్సి వస్తే జిల్లా ఎస్పీ ఇటీవల ప్రారంభించిన ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్‌డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్)ను వినియోగించుకోవాలని సూచించినట్లు వెల్లడించారు. సైబర్ మోసానికి గురైన తర్వాత బాధపడటం కంటే మోసానికి ముందే అప్రమత్తంగా ఉండటం ముఖ్యమని సీఐ బొజ్జప్ప పేర్కొన్నారు. అనుమానాస్పద ఫోన్‌కాల్స్, సందేశాలు, లింకులు, ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో తొందరపడకుండా సంబంధిత బ్యాంకు లేదా పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని, సైబర్ ప్రపంచంలోని అవకాశాలతో పాటు ప్రమాదాలను కూడా గుర్తించి అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు సీఐ బొజ్జప్ప వివరించారు

## మేరెడ్డిపల్లి వేణుగోపాల స్వామి సన్నిధిలో సంప్రదాయ భజన





**గోరంట్ల సెప్టెంబర్ 4: సీమ వార్త.** గోరంట్ల మండలం మేరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన విజయనగర సామ్రాజ్యం కాలం నాటి శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధిలో శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వంభర కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సంప్రదాయ భజన జరిగింది. అర్చక స్వామి మంజునాథ వేణుగోపాలస్వామి విగ్రహాన్ని విశేషంగా అలంకరించడంతోపాటు, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. జన్మాష్టమి సందర్భంగా వేణుగోపాలస్వామిని భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకున్నారు. సర్వాలంకార శోభితుడైన రుక్మిణి సత్యభామ సమేతుడైన శ్రీ స్వామి వారు సమ్మోహన రూపంలో భక్తులకు కనువిందు చేశాడు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, శ్రీవెంకటేశ్వరుడు, వేణుగోపాల స్వామి తదితర రూపాలను కీర్తిస్తూ భజన బృందం పలు సంగీత కీర్తనలను, భక్తి పాటలను వాళ్ల పేర్లు కావాలి సంప్రదాయబద్ధంగా పాడారు. మోహన్, నాగభూషణ, నరేంద్ర, జయచంద్ర, కృష్ణమోహన్, తదితరులు భక్తికీర్తనలు పాడగా, యం. రామాంజనేయులు, హార్మోనియం, వెంకటేష్ తబలా సహకారాన్ని అందించారు. చరిత్రకారుడు మైనాస్వామి పలువురు పరిసర గ్రామాల భక్తులు, బెంగళూరు నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## వీణ: "గొడుగు" తోడు గా...
## రెడ్ క్రాస్ సొసైటీలోకి అడుగులు.

.....రెడ్‌క్రాస్ చైర్మన్‌కు గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఘన సన్మానం

....నేత్రదానం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కలిసి పనిచేద్దాం

....ధర్మవరంలో జరిగే సేవా కార్యక్రమాలకు తప్పక హాజరవుతానన్న...రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్




గోరంట్ల: సెప్టెంబర్ 4 సీమ వార్త

గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత విస్తృత ప్రచారం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా గొడుగు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొడుగు నాగరాజు,ట్రస్ట్ సభ్యులు,సీనియర్ జర్నలిస్ట్ జయరాం రెడ్డి,దేవేంద్ర తదితరులు గోరంట్లలోని తన నివాసంలో రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొడుగు నాగరాజు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నేత్రదానం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్‌ను కోరారు. ధర్మవరంలో నిర్వహించే సామాజిక సేవా,నేత్రదాన అవగాహన కార్యక్రమాలకు తప్పక హాజరై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్ స్పందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తానని తెలిపారు. నేత్రదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాలను సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## సొంతూరి... జనం దాహం తీరుస్తున్న నాగేంద్రుడు.

.....కమ్మలవాండ్లపల్లిలో తాగునీటి కష్టాలు తీర్చిన సవితమ్మ వీరాభిమాని

.....ఉచిత ట్యాంకర్ తో ప్రజల దాహార్తి తీర్చిన వడ్డే నాగేంద్ర, ఉత్తమ రెడ్డి




**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త** గోరంట్ల మండలం కమ్మలవాండ్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు అడుగంటడం, బోర్లు వట్టిపోవడంతో గ్రామంలోని ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ నల్లాల్లో నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు దూర ప్రాంతం వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన సవితమ్మ వీరాభిమాని, యువ నాయకుడు వడ్డే నాగేంద్ర మరియు మాజీ సర్పంచ్ ఉత్తమ్ రెడ్డి తక్షణమే స్పందించారు. తన సొంత ఖర్చులతో ఉచిత తాగునీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రతి వీధిలోకి తిరిగి ప్రజలకు తాగునీటిని అందించారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ట్యాంకర్ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చేస్తుండటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు బిందెలు, క్యాన్లతో క్యూ కట్టి నీళ్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర, ఉత్తమ రెడ్డి మాట్లాడుతూ – "మా ఊర్లో మంచినీటి కోసం మా అమ్మలు, అక్కలు పడుతున్న కష్టం చూడలేకపోయాను. ప్రభుత్వం నుండి శాశ్వత పరిష్కారం వచ్చే వరకు నా వంతుగా ఈ చిన్న సహాయం చేస్తున్నాను. ఇది రాజకీయం కోసం కాదు, మానవత్వంతో చేస్తున్న సేవ" అని అన్నారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. " గత కొద్ది రోజులుగా ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. ఇలాంటి సమయంలో వడ్డే నాగేంద్ర ముందుకొచ్చారు ఆయన చేసిన సహాయం మరువలేనిది" అని కొనియాడారు. ఉచిత ట్యాంకర్ సేవలతో పాటు, గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొత్త బోరు వేయించేందుకు, పైప్ లైన్ మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తామని నాగేంద్ర, ఉత్తమ్ రెడ్డి హామీ ఇచ్చారు.

## గోపిక లకు "లక్కీ" గిఫ్ట్స్.

.....గోరంట్ల మాధవరాయుడు దేవస్థానంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

.....శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులకు బహుమతుల పంపిణీ






**గోరంట్ల, సెప్టెంబర్ 4 సీమ వార్త** గోరంట్ల పట్టణం లోని స్థానిక మాధవరాయుడు దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా గోరంట్ల మండల బీజేపీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు బిజెపి గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, సొంత ఖర్చులతో బహుమతులు ఏర్పాటు చేశారు. ఈ బహుమతులను శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి తో కలిసి ఆయన బహుమతులను అందజేసి అభినందించారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ బి. దేవరాజు స్వామి, పులేరు పొగాకు హరినాథ్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నరెద్దుల రాజారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు సూరి, బీజేపీ నాయకులు లక్ష్మీదేవమ్మ, అలివేలు, లక్ష్మారెడ్డి తదితరులతో పాటు మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

## యాదవ కృష్ణ భవన్ స్థలంలో కృష్ణాష్టమి వేడుకలు.

....కృష్ణాష్టమి వేడుకల్లో భాగమైన యాదవ్ లు.

... గోరంట్ల మాధవరాయుని ఆలయ ప్రాంగణంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.



**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త** గోరంట పట్టణ చివర ఉన్న కృష్ణ భవన్ నిర్మాణ స్థలంలో శుక్రవారం గోరంట్ల మండలం అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఆనందంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ కృష్ణాష్టమి. ఒకవైపు ప్రజలతో పాటు మరోవైపు కృష్ణుని సొంత కుల బాంధవునిగా భావించే యాదవులు సైతం ఒక పండుగ వాతావరణం లో వేడుకల్లో పాల్గొని సంబరాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం గోరంట్ల పట్టణంలోని మాధవరాయిని ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో గోరంట్ల మండల అఖిల భారత యాదవ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, రాష్ట్ర నాయకులు కొత్తపల్లి నరసింహులు, మండల అధ్యక్షులు ఆంజనేయులు, సింగిరెడ్డిపల్లి నరసురాం తదితరులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కృష్ణాష్టమి యొక్క ప్రాముఖ్యతను శ్రీకృష్ణుని యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర, సింగిరెడ్డిపల్లి భాస్కర, బూచేపల్లి ఆదినారాయణ, ఖాజాపురం రాజా, గణేష్, పులగుర్లపల్లి నరసింహులు, రెడ్డి చెరువు పల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి నాడు.. రత్నాకర్ కు జన్మదిన దీవెనలు.





**పుట్టపర్తి, సెప్టెంబర్ 4 (సీమవార్త బ్యూరో) :**

సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ జన్మదిన వేడుకలు శుక్రవారం పుట్టపర్తిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై రత్నాకర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రత్నాకర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, సత్యసాయి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం రత్నాకర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు జానకిరామయ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నవితరణ కార్యక్రమంలో రత్నాకర్ తో కలిసి మాజీ మంత్రి పాల్గొని భక్తులకు, ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోకులంలో నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో రత్నాకర్, పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని శ్రీకృష్ణునికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీల నాయకులు కోనంకి గంగాధర నాయుడు, సామకోటి ఆదినారాయణ, తోట్ల గంగాధర్, కృష్ణ ప్రసాద్, జయప్రకాష్, బేకరి నాయుడు, సురేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ద్వాపర యుగాన్ని తలపించిన ప్రశాంతి నిలయం..!!


-మొదటిపేజీ తరువాయి





దశాబ్దాలుగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు స్వయంగా జన్మాష్టమి సందర్భంగా గోవులకు ఆహారం అందిస్తూ వచ్చారు. అదే ప్రేమపూర్వక సంప్రదాయాన్ని కొనసాగిస్తూ శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ , ఇతర ట్రస్ట్ సభ్యులు గోవులకు ఆహారం అందించారు. అంతేకాకుండా ఆశ్రమ ప్రాంగణంలో సంరక్షిస్తున్న హాస్టల్ కుక్కలు, కుందేళ్లు, జింకలు, పక్షులకు కూడా ఆహారం అందించడం ద్వారా "ప్రతి జీవిలోనూ దైవాన్ని దర్శించాలి" అనే భగవాన్ సందేశాన్ని చాటిచెప్పారు. విద్యార్థులు ప్రేమతో రూపొందించిన శుభాకాంక్ష కార్డులు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదఘోష, మధుర భజనలు, కృష్ణ నామస్మరణ, గోసేవ, జీవకారుణ్యం, విద్యార్థుల ప్రేమార్పణలతో జన్మాష్టమి వేడుకలు భక్తి, ప్రేమ, ఆనందాల దివ్య సంగమంగా నిలిచాయి.

# టీచర్స్ డే వెనుక కథేంటీ




**హైదరాబాద్ :** భారతదేశవ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని (టీచర్స్ డే) ఎంతో ఘనంగా జరుపుకుంటారు. మన భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే గురువులను స్మరించుకుని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపే ఈ ప్రత్యేకమైన రోజు, మన దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కూడా. ఆయన కోరిక మేరకే ఆయన పుట్టినరోజును గురుపూజోత్సవంగా జరుపుకోవడం దశాబ్దాలుగా ఆనవాయతీగా వస్తోంది. ఈ సంప్రదాయం వెనుక ఒక ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. 1962లో సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన శిష్యులు, మిత్రులు కొందరు సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించడానికి అనుమతి కోరారు. దానికి ఆయన ఎంతో వినమ్రంగా స్పందించారు. తన పుట్టినరోజును వ్యక్తిగత వేడుకగా కాకుండా దేశంలోని ఉపాధ్యాయులందరినీ గౌరవించేలా 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని సూచించారు. ఆ మహనీయుడి నిరాడంబరత, గురువుల పట్ల ఆయనకున్న అపారమైన గౌరవం ఈ గొప్ప సంప్రదాయానికి నాంది పలికాయి. 1888లో జన్మించిన డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం రాజనీతిజ్ఞుడే కాదు, అంతకుమించి గొప్ప విద్యావేత్త. ఆయన తన జీవితంలో ఎక్కువ కాలాన్ని బోధనకే అంకితం చేశారు. కలకత్తా యూనివర్సిటీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఆయన ఆచార్యులుగా పనిచేశారు. యువత ఆలోచనలను, తద్వారా సమాజ నిర్మాణాన్ని ఉపాధ్యాయులే సరైన మార్గంలో నడిపించగలరని ఆయన బలంగా విశ్వసించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. విద్యార్థులు తమ గురువులకు బహుమతులు అందించి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులతో సత్కరిస్తాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన ఈ గొప్ప వారసత్వం, గురువుల ప్రాముఖ్యతను ప్రతి ఏటా మనందరికీ గుర్తుచేస్తూనే ఉంటుంది.

# తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 6న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిభిరం




**తొర్రూరు :** తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో తొర్రూర్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన హైదరాబాద్ కు చెందిన ప్రముఖ క్యాన్సర్ వైద్యశాల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ , రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో డాక్టర్ నాళ్ల ప్రత్యూష పర్యవేక్షణలోఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తొర్రూరు లయన్స్ క్లబ్ ప్రతినిధి, తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు మండలశాఖ అసోసియేట్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య, ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్ లో ఆదివారం ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు . ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి క్యాన్సర్ వ్యాధులకు ప్రముఖ వైద్య నిపుణులచే అత్యాధునిక వైద్య పరికరాలతో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలు ఈ క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి తొర్రూరు మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అవసరమైన మందులు ఉచితంగా అందచేయనున్నట్లు కోటయ్య ఈ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ వైద్య వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సుధాకర్ రెడ్డి, లైన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## బ్లీచింగ్ సరఫరా చేశారు... బిల్లుకు సున్నం పెట్టారు!

**బోనకల్ మేజర్ పంచాయతీలో రూ.1,02,500 బకాయిల బాగోతం?**

**మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారంటూ సరఫరాదారు ఆవేదన**

**రికార్డులు బయటపెడితే అసలు నిజాలు తేలుతాయంటూ కిషోర్ డిమాండ్**




**భద్రాద్రి** బోనకల్ మేజర్ గ్రామపంచాయతీ అవసరాల కోసం బ్లీచింగ్ సున్నం సరఫరా చేశామని, ప్రతి విడత సరఫరాకు సంబంధించి కార్యాలయ సిబ్బంది సంతకాలు కూడా తీసుకున్నామని.. అయితే బిల్లులు చెల్లించే సమయానికి మాత్రం కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారని ఆర్ఎస్ ఎంటర్‌ప్రైజెస్, ఖమ్మం ప్రతినిధి పి.కిషోర్ ఆరోపించారు. తనకు రావాల్సిన సుమారు రూ.1,02,500 బకాయిలను చెల్లించకుండా మూడు నెలలుగా జాప్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. 2024లో బోనకల్ మేజర్ గ్రామపంచాయతీకి బ్లీచింగ్ సున్నం సరఫరా చేసేందుకు అప్పటి కార్యదర్శి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంగీకారం కుదిరిందని కిషోర్ తెలిపారు. అందుకు అనుగుణంగా పలు దఫాలుగా బ్లీచింగ్ సున్నం సరఫరా చేశామని, సరఫరా చేసిన ప్రతిసారీ కార్యాలయ సిబ్బంది నుంచి స్వీకరణకు సంబంధించిన సంతకాలు తీసుకున్నామని పేర్కొన్నారు. అయితే సరఫరా చేసిన సామగ్రికి సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని గత మూడు నెలలుగా ప్రస్తుత కార్యదర్శిని కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని కిషోర్ ఆరోపించారు. ఇప్పటికే సుమారు రెండేళ్లుగా బకాయిల కోసం ఎదురుచూస్తున్నామని, పలు గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు వచ్చినప్పటికీ తమ బిల్లును మాత్రం చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, తమ విషయంలో మాత్రం చెల్లింపు జరగడం లేదని ఆయన పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల అసత్య ప్రచారం

**కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్**

**కురవి:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కురవి మండల కేంద్రంలో బాలగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు, అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలను పట్టించుకోని వారు, ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లు నటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజులలోనే రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ, 67 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, లక్షలాది నూతన రేషన్ కార్డుల మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని తెలిపారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు.

**డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధికి కొత్త దిశ**

డోర్నకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కృషితో గత రెండున్నర సంవత్సరాలుగా అనేక కీలక అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని బాలగాని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కురవి మండలంలో సుమారు రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, నర్సింహులపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, మరిపెడలో 50 పడకల ఆసుపత్రి, మున్సిఫ్ కోర్టు, వ్యవసాయ మార్కెట్, డోర్నకల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీ వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజలకు ఉపయోగపడే ఇంతటి కీలక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేదని ఆయన విమర్శించారు. మిషన్ కాకతీయ పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ప్రత్యక్షంగా గమనిస్తున్నారని, ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు, అసత్య ప్రచారాలు చేసినా ప్రజలు వాస్తవాలను అర్థం చేసుకుంటున్నారని బాలగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.